# విజ్ఞాపనము.

విషయాభిరతిమై లోకవృత్తములం దగిలి కడ లేని ఋణములఁ గాసిలి చిత్తవినోదనార్థ మెన్నఁడే నెదియే నొక సంగ్రథనముం గొని యందలిరసామృతముం గ్రోల నుంకించు తఱి నెట్టినాగరకులకైనను "ఈలోకారాధనచణుఁ డెవఁడు? ప్రకృతిపేశలమైన యీప్రకృతితత్త్వజ్ఞుని నిబంధమునం గల యంద మేమి?" అని సృష్టిని స్రష్టనుంగూర్చి కొంత విచికిత్స వొడమును సాజము. కావుననే యవ్వారినిర్వృతికై "ఇటఁ బుట్టతేనె. అటఁ బులిజున్ను. ఇందుఁ జాఱుపప్పు. అందు సంకుమదము. ఇవి పచ్చిపోఁకలు. అవి పసపుటాకులు—" అనుజాడ నందందుఁ గలవిశేషముల నందముగా నోపినకొలందిఁ జూపి వెలిఁబుచ్చుట కావ్యవనేచరుఁ డగుప్రతిప్రకటనకర్తకును ముఖ్యధర్మమగుట నిప్పట్టున మనకును గాలవిలంబము కాకుండఁ బ్రరోచనకై రెండొకమాటలఁ జెల్లించుట పాడియకదా! అగుఁ గాక! ముందు మనము చవిచూడనున్న క్షౌద్రపటలముం గూర్చిన దెవరు? 'కుమారదూర్జటి' వేంకటరాయామాత్యుఁ డని యీతని రెండవనామము. ఇతఁడు పాకనాటి యార్వేల నియోగుల వంశమువాఁడు. కాళియామాత్యునికొడుకు. ఆంధ్రభోజునియాస్థాని నలంకరించిన 'ధూర్జటి' కవిరా (ఆంధ్ర వాఙ్మయప్రపంచపాలనలోఁ గృష్ణరాయనికిఁ దోడుసూపినదిగ్గజములలోనొక్కఁడగుధూర్జటి నెఱుంగనివారుం గలరా!) జీతని

పెదతాతయఁట. వీరిది భరద్వాజగోత్రము.ఆపస్తంబసూత్రము. జ్ఞానప్రసూనాంబికాకరుణాపాత్రము. ఇతఁ డీగ్రంథము నాకు వీటిరా జగుచిన వేంకటాద్రియభ్యర్థనముమై నొనర్చెను. ఇందుఁ గృష్ణరాయభూపతి దిగ్జయము మొదలుగా యావచ్చరిత్రము వర్ణితమై యాతనికీర్తికిఁ బ్రఖ్యాపకమగుటఁ గృష్ణరాయవిజయము నాఁ బరఁగె. ఇక్కవికి ముందటివారును దరువాతివారును బండితకవులగుటం జేసి యీతనియొడలిధాతువులుసైతముసహజకవితాపవిత్రితము లగుటచే నీతనికవితయం దెచ్చటను గొఱంత దోఁప దని సహృదయులు విశ్వసించుచున్నారు. ఇక్కావ్యము శైలిలో నాతికఠినమై కావలసినరుచు లన్నియుఁ గలిగి సొబగుమీఱుచున్నది. సావిత్రీచరిత్రము,ఇందుమతీపరిణయము మున్నగునవి యీతనియితరకృతులు. కార్యాంతరవ్యగ్రుఁడనైననేను తక్కుంగలచరిత్రాంశములు లోఁతులు పాఁతులుం ద్రవ్వి విమర్శించుభారము చదువరులకే వదలితిని. ఈగ్రంథమునఁ గమ్మవారు కృష్ణరాయసార్వభౌమునిదండయాత్రలలోఁ దోడ్పడినట్లున్నందునఁ జాలకాలముక్రిందటనే మనకమ్మవారు ప్రఖ్యాతబలపౌరుషులని తేలుచున్నది. ఇందలి

“మాకరుణకుఁ బాత్రుండవు
ప్రాకటగతిఁ బద్యకావ్యఫణితిం జెపుమా,
శ్రీకృష్ణరాయచరితము
నీకవితాప్రౌఢి సుకవినికరము మెచ్చన్.”

అనుదానింబట్టి చూడఁగా వశ్యవాక్కులైన మనపండితప్రకాండులకును బ్రౌఢకవులకును నచ్చకపోయినఁబోయెఁగాక ! అప్పటికే తెనుఁగునఁ గొంతకొంత గద్యకావ్యరచనానైపుణికూడ

నకును సప్తాంగబలములు నరవరేణ్య
వీనిఁ దెలియంగవలయును వేలువేలు. 51

తే. అధిప వినుమయ్య మఱియు సప్తాంగము లగు
రాజ్యవాహనవస్త్రాభరణములు ఘన
సారతాంబూలములు మొదల్ జనపతులకుఁ
దెలియవలె ననియును మదిఁ దేటపడఁగ. 52

ఆ. ధరణిసామభేదదానదండంబులు
మాయయును సుపేక్ష మఱి మహేంద్ర
జాలమును ననంగ సప్తమహోపాయ
ములను దెలియఁ దగును ముద మెలర్ప. 53

తే. బోఁటి జూదంబు పానంబు వేఁట జనుట
తిట్టుటయు హేతువుగను దండించఁ దలఁచు
టొూచితి చొఱంగి యనుచితంబైనవ్యయము
సేయుటయు నివి వ్యసనము ల్వాయవలయు. 54

ఆ. ధనముఁ బాఁతిపెట్టి దైవాలయము గట్టి
వనము వేసి పెండ్లి వడుగుఁ జేసి
ధరఁ దటాకతతులు త్రవ్వించి పుత్త్రులఁ
గాంచవలయు ధరణికాంతుఁ డధిప. 55

క. సకలకవిరాజవిద్వ
త్ప్రకరము నితిహాసపరులు పౌరాణికులుం
బ్రకటపరిహాసకావలి
సుకరస్థితిఁ గొల్వ నృపతి సొం పొందవలెన్. 56

తే. సప్తసాగరపరివృతసకలధరణి
విలసితాష్టాదశద్వీపములను తనదు

మెచ్చరి కయ్యె స్వామి ధరణీశ పరాకు పరా కటంచు భా
స్వచ్చతురోక్తివైభవవిశాలసుధీయుతుఁ డై చెలంగుచున్.

### పంచచామరము.

నిజాముశాహువారలున్ మనీషశేషతుల్యులౌ
వజీర్లు గల్గుగోలకొండ వారిభూరిమంత్రులున్
గజాధినాథుపేర చాలఁ గాగిదమ్ము లంపుచున్
విజాపురమ్ములోనఁ గూడి వేడుకల్ దలిర్పఁగన్. 111

క. ఒద్ద న్వెంకోజి యనాఁ
దద్దయుఁ బెద్ద యనఁ దగినదాదోజి యనా
నిద్దఱుమంత్రులు నొండొరు
లొద్దికమై రాత్రి పగలు నూహల్ మిగులన్. 112

ఉ. వీరనృసింహరాయమణి వేడుకతోడుతఁ గృష్ణరాయలం
గోరికమీఱ రాజ్యమునకుం దొరఁ జేసిననాటనుండియున్
వీరుఁ డతండు శాత్రవులవెంటఁబడంగఁ దలంచు టెంతయున్
గౌరవ మొప్పనచ్చటిముఖాములు వ్రాయఁదొణంగి రెంతయున్

క. సింహాసనముల నరపతి
సింహావళి కధిక మహిమఁ జెన్నొందె సుమీ
సంహృతదుశ్శీలుం డగు
నంహోహరుఁ డైన వేంకటాద్రీశుకృపన్. 114

తే. అనుచు నొకకొంద ఱెక్కువ యనఁగ నేమి
యనియును సమంబె యనుచు నన్యోన్యకలహ
మంది క్రమ్మఱఁ దెలివంది యధికుఁ డెందు
నరపతి యటంచుఁ బలికిన నయ మెసంగ. 115

తే. లక్షలకొలంది భటజను లక్షయప్ర
తాపధౌరేయు లానృపోత్తమునిఁ గొల్చి
యేకమనమున నున్నవా రెంచి చూడ
లక్షగుణ్ణంబు గాదె బలంబు మనకు. 24

తే. ఏనుఁగులు వేయి బొందిలీ లెంచి చూడ
లక్షపెండారు లొకలక్షలక్షతురక
లిచటిబల మానృపాలున కెంచ భటులు
నాఱులక్షలు హరు లర్వదాఱువేలు. 25

తే. వఱలుకరు లొక రెండువే లరసి చూడ
రాజులును వెలములుం గమ్మప్రజలు ఘనులు
గలుగురాయలతోఁ బోరి గెలువ మనకు
వశమె యైన ఖుదా యున్నవాఁ డటంచు. 26

క. తమతమ హెచ్చరికలతోఁ
గమకంబున నుండి రంత ఘనతరశౌర్య
క్రమమున నుభయబలమ్ములు
సమరమునకు మొనసె నపుడు జనములు బొగడన్. 27

సీ. నడయాడుకొండలవడువున వేదండ
తండంబు లొండొండ మెండుకొనఁగఁ
గడలితరంగల బెడగానుచందానఁ
గాండప్రకాండముల్ కడు నటించ
వెదురుగుంపులె వెల్లివిరిసిన ట్లేతెంచె
ననఁగ బల్లెము లీఁటె లతిశయించ
నంచ లంబరమున మించిన ట్లంచిత
చ్ఛత్రచామర సితచ్ఛాయ లలర

నొకదండ శుకకాండ సుకుమారసారవా
క్రమణీయకలకలాపవము వినుచు
నొకమూల మజరాలయకనత్సరోవర
వికచారవిందము ల్వేడ్కఁ గొనుచు
నొకవంక సకలంకమకరందరసబిందు
ధారాఝరీతటుల్ దాఁటి చనుచు
తే. సలరునలరులు తలిరులు ఫలము లెలమి
చెలిమిచెలువలతోఁగూడఁ జిదిమికొనుచు
నగుచు మెల్లన నే నుండునవ్యఫలస
మన్వితం బైనయొలమావి కపుడు జేరె. 49
తే. చేరి యప్పు డేను దాల్చినచిన్నిఫలము
లన్ని గైకొని నసుఁ జూచి యద్భుతమున
వెలఁది కనుఁగొంటె యిది యొక్కవింతచిలుక
యెచట నుండియొ చనుదెంచె నిచటి కిపుడు. 50
క. అని నెచ్చెలులుం దానును
నసుఁ బట్టుకొనం దలంచి నవ్వుచు రా న
వ్వనజాక్షితోడఁ బల్కితి
ఘనతరవాక్పౌఢిమంబు గడలుకొనంగన్. 51
తే. తరుణి సామాన్యముగ నన్ను దలఁచ వలదు
ధరణిజనులకు నసుఁ బట్టఁ దరముగాదు
నీగుణాతిశయప్రౌఢి నేను మున్నె
చాల విని యుందు నెందెందు జగతియందు. 52
ఉ. కన్నులపండు వై తనరఁ గన్గొనఁ గల్గెఁ గదా లతాంగి న
న్నన్ననసేయ నీదుచరణంబులప్రాపులనుండ నెంచితిం

